జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 28-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# వేలిముద్ర పడాల్సిందే..

**నల్గొండ,జులై 27 :**
పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందిస్తున్న రేషన్ సరుకులు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ఈ-కేవైసీ ప్రక్రియ మొదలుపెట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2024 సంవత్సరంలో మొదలైన ఈ-కేవైసీ మొదట్లో వేగంగానే నిర్వహించినా ఆ తర్వాత లబ్ధిదారుల్లో నిర్లక్ష్యం, అధికారులు దృష్టి సారించకపోవడం, డీలర్లు పట్టించుకోకపోవడంతో ఈ-కేవైసీ ప్రక్రియ మందగించింది. జిల్లాలో ఇప్పటివరకు 81.76శాతం మాత్రమే పూర్తిచేశారు. ఈసారి పౌరసరఫరాల శాఖ ఈ-కేవైసీ పూర్తి చేయడానికి గడువు విధించడంతో రేషన్ లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది. ఈనెల 31 వరకు రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారుడు ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని లేనిపక్షంలో రేషన్ నిలిచిపోతుందని అధికారులు చెబుతున్నారు. మరో ఐదు రోజుల గడువు మిగిలి ఉండడంతో ఈ-కేవైసీ కానివారి జాబితాలు రేషన్ డీలర్లకు పంపించారు. లబ్ధిదారులకు డీలర్లు సమాచారం అందిస్తూ ఈ-కేవైసీ చేస్తున్నారు. రేషన్ కార్డుల్లో లబ్ధిదారులకు అన్నపూర్ణ కార్డుదారులకు ఒక్క యూనిట్‌కు 10కిలోలు, అంత్యోదయ కార్డుదారులకు 35కిలోల చొప్పున, ఆహార భద్రతా కార్డులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యం ప్రభుత్వం అందజేస్తుంది. కార్డులో సభ్యులుగా ఇతర దేశాల్లో ఉన్నవారు, అలాగే చనిపోయిన వారి పేర్లు కూడా కొనసాగుతున్నాయి. వారి పేరుతో కుటుంబ సభ్యులు రేషన్ కోటా తీసుకుంటున్న క్రమంలో ఇలాంటి వారిని గుర్తించడానికి ఈ-కేవైసీ తప్పనిసరిగా మారింది. లబ్ధిదారులు రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-పాస్ మిషన్‌లో వేలిముద్ర వేయడం ద్వారా కేవైసీ నమోదు చేయాల్సి ఉంటుంది. ఈసారి మాత్రం ఈనెల 31 తర్వాత ఈ కేవైసీ కాని లబ్ధిదారులకు రేషన్ నిలిచిపోయే ప్రక్రియను తప్పనిసరి చేయనున్నారు.



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు

## ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ -కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, జూలై 27, (ప్రజాజ్యోతి ):** నూతనంగా నియమితులైన పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు విశేష కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

మిగతా 4లో...

వరుస ప్రమాదాలతో..

## మృత్యు మార్గంగా జంకుతండా క్రాస్ రోడ్

స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు




**మిర్యాలగూడ, జులై 27,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు కోదాడ - జడ్చర్ల హెవీ పై ఉన్న జంక్ తండా క్రాస్ రోడ్ వరుస ప్రమాదాలతో మృతి మార్గంగా మారింది. ఆ మార్గంలో నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుండగా కొందరు

మిగతా 5లో...



## న్యాయం చేయండి... లేదా చచ్చేందుకు అనుమతి ఇవ్వండి

- కన్నీటితో ఆర్డిఓ ను ఆశ్రయించిన వృద్ధ దంపతులు
- కొడుకులకు ఆస్తిపంచినా... తమ జీవనం కోసం ఉంచుకున్న భూమి కోసం వేధిస్తున్నారని ఆవేదన
- వీల్ చైర్ లో ఉన్న మామ పై చెప్పుతో దాడి చేసిన పెద్ద కోడలు పై గతంలో కేసు
- కేసు వాపస్ తీసుకోవాలంటూ బెదిరింపులు
- న్యాయం చేయాల్సిన ఎస్ఐ బూతులు తిడుతున్నాడు అంటూ ఆర్డీవో వద్ద రోధించిన వృద్ధ దంపతులు

**మిర్యాలగూడ, జులై 27,( ప్రజాజ్యోతి ):** మానవ సంబంధాలు.. ఆర్థిక సంబంధాల ఉచ్చులో పడి విలవిలలాడుతున్నాయి... మానవత్వం మంట కలిసిపోతుంది.. నవ మాసాలు మోసి ..

మిగతా 6లో...

## ఇన్స్ట్రక్టర్ ఆయాలకు నియామక పత్రాలు అందజేత



**పాలకవీడు,జులై 27(ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలానికి 2026- 27 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని మూడు పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతులకు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా ఎంపీపీ ఎస్ పాలకీడు, ఎంపీపీఎస్ జాన్పహాడ్, ఎంపీపీఎస్ శూన్య పహాడ్ పాఠశాలకు ఒక్కొక్క ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులను మంజూరు చేయడం జరిగింది. జాన్ పహాడ్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఎంపిక కాబడిన ఇన్స్ట్రక్టర్ చలవాది అరుణ,ఆయా కోడబోయిన భవాని లకు గ్రామ సర్పంచ్ కేలావత్ కవిత, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్, మహిళా కాంగ్రెస్ జ్యోతి, ఎస్ కే బాల సైదా, శ్రీకాంత్, శేషు, ఉపాధ్యాయులు, గ్రామ పార్టీ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

**- నోషి ల్యాబ్‌లో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు**

**- మత్తు రహిత సమాజ నిర్మాణానికి పిలుపు**

**- సీఐ మన్మధ కుమార్**





**చౌటుప్పల్, ( ప్రజా జ్యోతి ):** మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును చిదిమేస్తున్నాయని, వాటికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని దేవలమ్మనగారంలో ఉన్న 'నోషి ల్యాబ్' పరిశ్రమ ఆవరణలో సోమవారం ఉద్యోగులు, కార్మికులకు 'యాంటీ డ్రగ్స్'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి అనేకమంది యువకులు తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే తీవ్రమైన చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు మత్తుకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. మీ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు చేరవేయాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. మత్తు రహిత

# సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నూకల వేణుగోపాల్ రెడ్డి**



**దామరచర్ల, జులై 27,( ప్రజాజ్యోతి ):** వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించి, మన్ననలు పొందాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం దామరచర్ల మండలంకేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ పే పాయింటును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుంటూ అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా వారిని షాప్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. వారి వెంట మిర్యాలగూడ 6వ,వార్డు ఇందిరమ్మ కాలనీ కౌన్సిలర్ అడోత్ అశోక్ నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగు నాయక్, ఎస్బిఐ పే పాయింట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కనుక నరేష్, దామరచర్ల బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు గడగోజు అశోక్ చారి,షాప్ ఓనర్ నామా రవీందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై పోరాటాలకు శ్రీకారం

**అన్నారం గ్రామంలో రైతులతో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**



**మిర్యాలగూడ, జూలై 27, ( ప్రజాజ్యోతి ):** నవంబర్ నెలలో మొట్టమొదటిసారిగా నల్గొండ కేంద్రంలో జరిగే జాతీయ రైతు మహాసభల నుండి రైతాంగ పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం జాతీయ నాయకుడు జూలకంటి రంగారెడ్డి తెలిపారు . సోమవారంమిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలో పొలాల్లో నాట్లు వేస్తున్న రైతాంగం దగ్గరికి వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని రైతాంగాన్ని కలిసి మహా సభలకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గాలాలు కష్టించి పని చేసిన రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించ డంలో ప్రభుత్వాలు విఫలమైనాయన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి రైతును రాజు చేస్తామని ప్రకటనలు చేయడం తప్ప వారికి చేసింది శూన్యమన్నారు. రుణమాఫీ చేస్తామని బూర్జువ పార్టీలు ఉపన్యాసాలతో ప్రజలను ఆకట్టుకుని అధికారం వచ్చిన తర్వాత దాని గురించి ప్రస్తావించకుండా వాగ్దానాలను విస్మరిస్తా రని విమర్శించారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తామని మాట ఇచ్చి దాన్ని అమల్లో అనేక సందేహాలనువెలిబుచ్చుతూ మాట తప్పే ఆలోచన చేస్తున్నారని దీన్ని చూస్తూ రైతాంగం సహించబోదని వారు హెచ్చరించారు. రైతు లేనిది అభివృద్ధి జరగదని వారిని బుజ్జగిస్తున్నారు తప్ప వారికి పెన్షన్ గాని భరోసా సౌకర్యాలు కానీ కల్పించకపోవడం శోచనీయమన్నారు. రైతుల ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలపై జాతీయ స్థాయిలో జరిగే మహాసభలో చర్చించి పలు తీర్మా నాలు చేసి సమరశీల పోరాటాలకుసమాయత్తం చేయనున్నట్టు వారు తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన నలగొండ జిల్లాలో మహాసభలు జరపాలని ఆలోచన జాతీయ రైతు సంఘం చేసిందన్నారు. మొట్ట మొదటిసారిగా నల్గొండ లో జాతీయమహాసభల సందర్భంగా రైతులు తమకు తోచిన విధంగా సహకరించిమహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు డబ్బీకార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగారెడ్డి,మండల కార్యదర్శి ఎం.రవి నాయక్, నాయకులు అప్పారావు, అన్నారం గ్రామంలో కాంతారెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి బెనర్జీ,కన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నివారణలో సీసీ కెమెరాలదే కీలకపాత్ర

**-వన్‌టౌన్ పోలీసులు**

**-సీసీ కెమెరాల ఏర్పాటుపై 29వ డివిజన్‌లో వన్‌టౌన్ పోలీసుల అవగాహన సదస్సు**

**-ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యం- వన్ టౌన్ ఎస్సై సంపత్**



**నల్గొండ టౌన్ జులై 27, (ప్రజా జ్యోతి):** నల్గొండ పట్టణంలోని 29వ డివిజన్‌లో వన్‌టౌన్ సీఐ వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై సంపత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రాధాన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి వీధి, ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే భద్రత మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని ఎస్సై సంపత్ వివరించారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ ఏఐఎంఐఎం కార్పొరేటర్ ఖాజా సమీయోద్దీన్ (నదీమ్), కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. సురక్షిత నల్గొండ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పోలీసులు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-యువజన మండల అధ్యక్షులు బట్టే సంతోష్



రామన్నపేట, జులై 27 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భట్టే సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం నాడు మండలంలోని 24 గ్రామ పంచాయతీల యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం ఆదేశానుసారం, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు రఘుమారెడ్డి సహకారంతో సభ్యులను నియమించినట్లు రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా బట్టె సంతోష్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన గ్రామ అధ్యక్షులకు మరియు కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య

మిర్యాలగూడ, జులై 27,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణ శివారులోని చిల్లాపురం సమీపంలో రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగు చూసింది. రైల్వే ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు ఐటిపాముల సోమలింగం కుమారుడైన అభినవ్ (32) ఓ దుకాణం లో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన అభినవ్ రైలు కిందపడి ఆత్మహత్య పాల్పడినట్టు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## తల్లిదండ్రులను మించిన బంధం ఉందునా

భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి): మనిషి జీవితంలో ఎన్నో బంధాలు ఏర్పడతాయి. స్నేహాలు, బంధుత్వాలు, పరిచయాలు కాలంతో పాటు మారిపోతుంటాయి. కానీ ఎలాంటి పరిస్థితుల్లోనూ మారని ఒకే ఒక్క బంధం తల్లిదండ్రుల ప్రేమ. ఒక చిన్నారి మొదటి అడుగు వేయడం నుంచి జీవితంలో స్థిరపడే వరకు ప్రతి క్షణం వెన్నంటి నిలిచేది తల్లిదండ్రులే. తమ కష్టాలను దాచిపెట్టి, పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేస్తారు. పిల్లలు బాగా చదవాలని, ఉన్నత స్థాయికి చేరాలని కలలు కంటారు. వారి ఆనందమే తమ ఆనందంగా భావిస్తారు. కాలం మారుతోంది. సాంకేతికత పెరుగుతోంది. కానీ కొందరు పిల్లలు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, ఒంటరిగా వదిలేయడం వంటి సంఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. చిన్నప్పుడు చేయి పట్టి నడిపించిన వారిని, పెద్దయ్యాక చేయి వదిలేయడం మానవత్వానికి తగదు.తల్లిదండ్రులు మనకు ఇచ్చిన ప్రేమను, ఆప్యాయతను తిరిగి ఇవ్వలేకపోయినా, వారిని గౌరవించడం, ప్రేమగా చూసుకోవడం, వారి మనసును గెలుచుకోవడం ప్రతి బిడ్డ బాధ్యత. ఎందుకంటే ఈ ప్రపంచంలో తల్లిదండ్రులను మించిన బంధం లేదు... వారి ప్రేమను మించిన సంపద లేదు. అందుకే ఆలోచించు నేస్తమా..



## రాజగోపాల్ రెడ్డిని విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

- కృతజ్ఞత మరిచి మాట్లాడటం ఎమ్మెల్యే రాజకీయ అపరిపక్వత

- సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకుడు భీమిడి ప్రదీప్ జీ మండిపాటు

చౌటుప్పల్, జులై 27 ( ప్రజా జ్యోతి ): సొంతంగా రాజకీయ పునాది లేక, అండగా నిలిచిన నాయకుడి బలాన్నే ఆసరాగా చేసుకుని గెలిచిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నాడు అదే నాయకుడిపై విమర్శలు చేయడం అత్యంత శోచనీయమని సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకుడు, ఎస్.లింగోటం సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ మండిపడ్డారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద తుంగతుర్తి టికెట్ ఇప్పించడంలోనూ, ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ప్రజల్లో ఎమ్మెల్యేను గెలిపించడంలోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వహించిన పాత్రను మందుల సమెల్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. అంతటి సీనియర్ నాయకుడికి 'మంత్రి పదవి ఇవ్వొద్దు' అని సామెల్ మాట్లాడటం ఆయన రాజకీయ



అపరిపక్వతకు, కృతజ్ఞతా రాహిత్యానికి అద్దం పడుతోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కష్టాల్లో ఉన్న ఏ పేదవాడికైనా తనవంతు సాయమందించే పెద్ద మనసు రాజగోపాల్‌రెడ్డికి ఉందన్నారు. అలాంటి నాయకుడికి మంత్రివర్గంలో చోటు లభిస్తే రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసేవకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. స్వార్థ రాజకీయాల కోసం సొంత పార్టీ సీనియర్లపైనే విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, కృతజ్ఞత మరచిన నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలే బ్యాలెట్ బాక్స్ ద్వారా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## స్మశాన వాటికను హరితవనంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

- ఫణిగిరి గ్రామంలో సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కల నాటడం కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు

నాగారం జులై 27 ప్రజా జ్యోతి : పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామ స్మశాన వాటికలో సోమవారం విస్తృతంగా మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల నీడ, ఫల, ఔషధ మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం ఎస్సై చిరంజీవి హాజరైనారు,ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ,పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. స్మశాన వాటికల వంటి ప్రభుత్వ స్థలాలను పచ్చదనంతో నింపడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడటంతో పాటు భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా, వాటి పెంపకం, సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గ్రామాభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణకు కీలక



స్థానం ఉందని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షిస్తే గ్రామం మరింత పచ్చదనంతో కళకళలాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాను ప్రకాష్ యాదవ్, కార్యదర్శి సురేష్,పానగంటి నరసింహారెడ్డి, బత్తుల కరుణాకర్, సత్తయ్య, రవి,భాస్కర్, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో పసునూర్ విద్యార్థినికి ప్రథమ స్థానం

- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక--ఘనంగా సన్మానించిన ప్రధానోపాధ్యాయులు

నాగారం జులై 27 ప్రజా జ్యోతి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026లో నాగారం మండలం జెడ్పీహెచ్ఎస్ పసునూర్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని చిరంజీవి బొంగు లోహిత ప్రథమ స్థానం



సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్ర హరికిషన్ విద్యార్థినిని శాలువాతో సత్కరించినగదు బహుమతిని అందజేసి అభినందించారు.అలాగే పోటీల్లో పాల్గొన్న ఇతర విద్యార్థినీ, విద్యార్థులను కూడా శాలువాలతో ఘనంగా సన్మానించారు.పాఠశాల పీడీ బత్తుల కళమ్మను సైతం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు,విజయలక్ష్మి, శోభారాణి, రాజు,వెంకన్న, రాములు, వీరస్వామి, శ్రీదేవి, హెచ్.బీ. చారి, వీరయ్య తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారుద.

## కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు

భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి): మండలం దేశ్‌ముఖిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో 27వ కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం



రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కల్నల్ రాజా దత్తా, ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ జి. కృష్ణవేణి, ఎన్‌సీసీ అధికారి డా. పి. రూప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎన్. పవని, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**-కేకే కమిటీ పేరుతో కాలయాపన వద్దు-ఉద్యమకారులకు న్యాయం చేయాలి**

**-ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య**

రామన్నపేట, జూలై 27 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు సోమవారంరామన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని స్వాగతిస్తున్నప్పటికీ, కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వారీగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన హక్కులను అమలు చేయాలని, ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల నెలవారీ పింఛన్, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్నవారితో పాటు బైండోవర్ కేసులు ఎదుర్కొన్న ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని,



తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేకంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సాంస్కృతిక విభాగం కళాకారుల సంఘం జిల్లా కన్వీనర్ గంధమల్ల వెంకటేశం, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు రెబ్బాసు రాములు, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, సీపీఐ మండల మాజీ కార్యదర్శి గంగాపురం యాదయ్య, స్థానిక చీఫ్ ఎడిటర్ డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి ఇమామ్, మాజీ ఉపాధ్యక్షుడు మద్దెగల్ల నరసింహ, కైరంకొండ సంతోష్, ఎర్ర రమేష్ గౌడ్, పెండం రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ -కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే**

మిర్యాలగూడ, జూలై 27, ( ప్రజాజ్యోతి ): నూతనంగా నియమితులైన పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు విశేష కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ కార్యకర్తలనుసమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతన అధ్యక్షులను కోరారు .ఈసందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వన్, టూ టౌన్ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్రకుమార్, మహ్మద్ మోయిజ్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రెగట్టి రవీందర్ రెడ్డి, దామరచర్ల మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర నాగు నాయక్ లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## బేటీ బచావో--బేటీ పడావో నిధులతో

# బాలభవన్ విద్యార్థినులకు హైదరాబాద్ విహారయాత్ర

**-నూతన వస్త్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 27(ప్రజాజ్యోతి): ఆడపిల్లల విద్యాభివృద్ధి,సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) ఆధ్వర్యంలో 'బేటీ బచావో--బేటీ పడావో' నిధులతో హైదరాబాద్‌కు నిర్వహిస్తున్న విహారయాత్రకు బయలుదేరిన బాలభవన్ విద్యార్థినులకు సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసం,మానసికఉల్లాసం,ప్రపంచఅవగాహనపెంపొందించేందు కు విద్యా విహారయాత్రలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా విద్యార్థినులు చారిత్రక,సాంస్కృతిక, విజ్ఞాన సంబంధిత ప్రముఖ ప్రాంతాలను





సందర్శించి కొత్త విషయాలను తెలుసుకుని,తమ విజ్ఞానాన్ని మరింత విస్తరించుకోవాలని ఆకాంక్షించారు. ఆడపిల్లల విద్య,భద్రత,సాధికారత లక్ష్యంగా 'బేటీ బచావో--బేటీ పడావో' కార్యక్రమం ద్వారా జిల్లాలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.నర్సింహారావు,ఏసీడీపీవోకిరణ్మయి,డీసీపీ రవికుమార్,మహిళా సాధికారతకేంద్రజిల్లాకోఆర్డినేటర్చైతన్య,శాఖసిబ్బంది,బాలభవన్ సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ విజయవంతం చేసిన అందరికి అభినందనలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు**



పాలకవీడు, జూలై 27(ప్రజా జ్యోతి): రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గత నెలరోజులు గా సర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ లో పాల్గొని పాలకీడు మండలం 100% ఎన్యూమరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, సర్పంచ్ లకు,కార్యకర్తలకు బిఎల్ఓ లకు, మండల తాశీల్దార్ వాజీద్ అలీ కి, వారి సిబ్బందికి జి పి ఓ లకు సర్ ప్రక్రియలో పాల్గొన్న ప్రతి వ్యక్తి కి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి. సుబ్బారావు.

నా నియోజకవర్గంలో నీకేం పని" అనడం అహంకారానికి ప్రతీక

# తెలంగాణ ఉద్యమ కారులు కళాకారులకు న్యాయం చేయాలి

**కేకే కమిటీ నివేదికను వెంటనే పూర్తి చేసి అమలు చేయాలి**

**మిర్యాలగూడ ఉద్యమకారుల ఫోరం డిమాండ్**



మిర్యాలగూడ, జూలై 27,( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వేలాది మంది ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మిర్యాలగూడ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ తన నివేదికను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి, ఆ నివేదిక ఆధారంగా వెంటనే అమలు చర్యలు చేపట్టాలని ఫోరం డిమాండ్ చేసింది.సోమవారం మిర్యాల గూడ అమరవీరుల స్థూపం వద్ద నిర్వహిం చిన విలేకరుల సమావేశంలోనాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం అనేది కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమని, ఆ ఉద్యమ విజయానికి ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు, విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు, మహిళలు, ప్రజా సంఘాలు అందరూ విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు ప్రభుత్వం నుంచి ఆశించిన గుర్తింపు, గౌరవం, అవకాశాలు పూర్తిస్థాయిలో అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఏర్పాటు చేసిన కేకే కమిటీ నివేదికను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి, అర్హులైన ఉద్యమకారులకు గుర్తింపు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష సేవలు అందించిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, కేకే కమిటీ నివేదికను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరోసారి కోరారు. ఈ సమావేశం లో మాలోతు దశరథ నాయక్, మాడుగుల శ్రీనివాస్, నకిరేకంటి కిరణ్ కుమార్, బంటు వెంకటేశ్వర్లు, ఎస్.కె. ఇక్బాల్ (ఆర్టీసీ), గంధం సైదులు, జంగం శ్రీనివాస్, ఎం.డి. మహమూద్, ఎర్రబెల్లి దుర్గయ్య, గొప్పని నగేష్, తాళ్లపల్లి నరసయ్య, సామ కోటయ్య, దాసరాజు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు దాతల అండ

**- దొండపాడు లో విద్యార్థులకు బ్యాగులు... చింతలపాలెం స్కూల్ కు సౌండ్ సిస్టమ్**




**చింతలపాలెం జూలై 27 (ప్రజా జ్యోతి) :** మండలంలోని దొండపాడు ఎంపీపీ ఎస్ఎస్సీ కాలనీ పాఠశాలలో సోమవారం 40 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాల పేరెంట్ సాలె నాగరాజు విజ్ఞప్తి మేరకు మెట్టు వెంకటరామిరెడ్డి స్పందించి విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు నన్నెపంగు శేఖర్, రేపాల సత్యవతి బాబూరావు, బత్తుల జోజప్ప, దారెడ్డి నరసింహారెడ్డి, సాలె శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు రాజేష్, లక్ష్మి, యామిని, సుజాత, ఇతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **స్కూల్ కు సౌండ్ సిస్టమ్ :**చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌండ్ సిస్టమ్ చెడిపోవడంతో దాత ఉస్తెల శ్రీనివాసరెడ్డి సుమారు ?18 వేల రూపాయల తో సౌండ్ సిస్టమ్‌ను పూర్తిగా మరమ్మతు చేయించడంతో పాటు రెండు కొత్త సౌండ్ స్పీకర్ బాక్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సహకరించిన వనం పాపారావు, ఉస్తెల శ్రీనివాసరెడ్డి లకు ప్రధానోపాధ్యాయులు నారపరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు కోసం..
## సెల్ టవర్ ఎక్కి యువకుడి హల్ చల్

**నచ్చజెప్పి కిందికి దించిన పోలీసులు**





**మిర్యాలగూడ,జూలై 27,( ప్రజాజ్యోతి ):** గత మూడున్నర దశాబ్దాలుగా... తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేస్తుంది.. కానీ తమకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని, తాను చనిపోయాక అయినా తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఆవేదన వ్యక్తం చేస్తూ...పెయింటింగ్ కార్మికుడు మహమ్మద్ యూనస్ సోమవారం మిర్యాలగూడ పట్టణం లో జియో సెల్ టవర్ ఎక్కి హల్ చల్ చేశాడు. సుమారు అరగంటసేపు ఆ ప్రాంతమంతా ఉద్రిక్తత నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోనిబంగారు గడ్డకు చెందిన పెయింటింగ్ కార్మికుడు యూనుస్ నేను, మా నాన్న 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉండి పనిచేస్తున్నామని, ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలిసిన వెంటనే టూటౌన్ సీఐ సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు టవర్ ఎక్కిన యూనుస్ తో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాననినచ్చజెప్పారు. అదేవిధంగా డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటానని ఫోన్లో వివరించి,టవర్ దిగాలని శాంతింప చేశారు. చిలుకూరి బాలు,సీఐ, ప్రత్యేక చొరవతో యూనుస్ టవర్ దిగాడు. ఈ విషయం మిర్యాలగూడ పట్టణంలో కొద్ది నిమిషాలలో సంచలనం రేకెత్తించడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఎట్టకేలకు కిందికి దిగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# వరుస ప్రమాదాలతో..మృత్యు మార్గంగా జంకుతండా క్రాస్ రోడ్

**స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు**





**మిర్యాలగూడ, జులై 27,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు కోదాడ – జడ్చర్ల హైవే పై ఉన్న జంక్ తండా క్రాస్ రోడ్ వరుస ప్రమాదాలతో మృతి మార్గంగా మారింది. ఆ మార్గంలో నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుండగా కొందరు క్షతగాత్రులుగా మరిపోతుండగా, మరికొందరు మృత్యువు పాలవుతున్నారు. కొద్ది నెలల కాలంలో సజ్జల వెంకట్ రెడ్డి, రమావత్ సక్రు రోడ్డు ప్రమాదంలో చనిపోగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడుగుంట్ల ప్రసాద్ అనే యువకుడు చనిపోయాడు. ప్రమాదాలతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఈ క్రాసింగ్ వద్ద సిగ్నల్ ఏర్పాటు చేయాలని, సరైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని గతంలో అనేక పర్యాయాలు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆర్డివోకు వినతి :- ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న జంక్ తండా క్రాస్ రోడ్డు వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు, ఇతర జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అదేవిధంగా గ్రామంలో దొంగతనాలు గంజాయి సేవకులు ఎక్కువయ్యారని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నివారణ చర్యలు తీసుకోవాలంటూ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేరావత్ విజయ్ నాయక్ సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.




# కోమటిరెడ్డి సోదరుల జోలికొస్తే సహించేది లేదు

**- ఎమ్మెల్యే మందుల సామెల్ వ్యాఖ్యలపై చౌటుప్పల్ కాంగ్రెస్ నిప్పులు**

**- పేదల పెన్నిధి రాజగోపాల్ రెడ్డిపై నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు**

**- సామెల్ వ్యాఖ్యలను ఖండించిన పావని రమేష్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి**



**చౌటుప్పల్ ( ప్రజా జ్యోతి ):** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలపై చౌటుప్పల్ కాంగ్రెస్ శ్రేణులు అగ్గిమీద గుగ్గిలమయ్యాయి. చవకబారు పబ్లిసిటీ కోసం నోటికొచ్చినట్లు వాగితే చూస్తూ ఊరుకునేది లేదని, కాంగ్రెస్ శ్రేణుల తిరుగుబాటు ఎదుర్కోక తప్పదని తీవ్రంగా హెచ్చరించాయి. సోమవారం చౌటుప్పల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్, ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గంలో ఏ పేదవాడికి ఆపద వచ్చినా, ప్రాణాంతక వ్యాధులతో ప్రాణాపాయంలో ఉన్నా, రూపాయి లేక ఏ విద్యార్థీ చదువుకు దూరం కాకూడదని తన సొంత సంపాదన నుంచి కోట్లాది రూపాయలు గుమ్మరించిన మహోన్నత వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని నాయకులు కొనియాడారు. రూపాయి సహాయం చేయని మందుల సామెల్, తన సొంత జేబుల నుంచి కోట్లు వెచ్చించి పేదల గుండెల్లో నిలిచిన ప్రజాబంధు రాజగోపాల్ రెడ్డిని విమర్శిస్తారా అని మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి చేసిన సేవల్లో కనీసం ఒక్క శాతమైనా చేసే ధైర్యం, ధర్మం సామెల్‌కు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో, కాంగ్రెస్ బలోపేతంలో, నల్గొండ జిల్లా సమగ్రాభివృద్ధిలో కోమటిరెడ్డి సోదరుల పాత్ర చరిత్ర పుటల్లో నమోదైందని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. అసలు కోమటిరెడ్డి సోదరుల పేరు ఎత్తే అర్హత కానీ, వారిని విమర్శించే కనీస రాజకీయ స్థాయి కానీ మందుల సామెల్‌కు ఎంతమాత్రం లేదన్నారు. సొంత నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ లబ్ధి పొందాలనుకోవడం ఆయన రాజకీయ అజ్ఞానానికి, దిగజారుడుతనానికి అద్దం పడుతోందని విమర్శించారు.ఎమ్మెల్యే మందుల సామెల్ సోషల్ మీడియా వేదికగా చేసిన పిచ్చి ప్రేలాపనలను తక్షణమే ఉపసంహరించుకుని, కోమటిరెడ్డి సోదరులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వెనుక దాక్కుని కుట్ర పూరిత రాజకీయం చేయడం మానుకుని, చేతనైతే నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే కాంగ్రెస్ శ్రేణులు ఏంటో, వారి పవర్ ఏంటో చూపిస్తామని, ప్రజాక్షేత్రంలోనే సామెల్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కోమటిరెడ్డి సోదరులపై కానీ, కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై కానీ మరోసారి సోషల్ మీడియాలో నిరాధార వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ , స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి....లేదా చచ్చేందుకు అనుమతి ఇవ్వండి

- కన్నీటితో ఆర్డీఓ ను ఆశ్రయించిన వృద్ధ దంపతులు
- కొడుకులకు ఆస్తిపంచినా... తమ జీవనం కోసం ఉంచుకున్న భూమి కోసం వేధిస్తున్నారని ఆవేదన
- వీల్ చైర్ లో ఉన్న మామ పై చెప్పుతో దాడి చేసిన పెద్ద కోడలు పై గతంలో కేసు
- కేసు వాపస్ తీసుకోవాలంటూ బెదిరింపులు
- న్యాయం చేయాల్సిన ఎస్ఐ బూతులు తిడుతున్నాడు అంటూ ఆర్డీవో వద్ద రోధించిన వృద్ధ దంపతులు






**మిర్యాలగూడ, జులై 27,( ప్రజాజ్యోతి ):** మానవ సంబంధాలు.. ఆర్థిక సంబంధాల ఉచ్చులో పడి విలవిలలాడుతున్నాయి... మానవత్వం మంట కలిసిపోతుంది.. నవ మాసాలు మోసి .. కని,పెంచి.. రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించిన ఆస్తిని కన్న బిడ్డలకు ఎకరాల కొద్ది పంచినప్పటికీ... వృద్ధాప్యంలో వైద్య ఖర్చులకోసం తమ పేరిట ఉన్న భూమిని కూడా పంచాలంటూ... ఆస్తి కోసం కన్నతల్లిదండ్రుల పైనే కఠినంగా వ్యవహరిస్తూ... బ్రతికుండగానే వారికి నరకం చూపిస్తున్న కన్న కొడుకు, కోడళ్ళ దయనీయ వృ(క)ధ ఇది... వీల్ చైర్ లో ఉన్న ఇంటి పెద్ద కు సేవ చేయాల్సింది పోయి.. చెప్పుతో విచక్షణ రహితంగా బాధటంతో అప్పట్లో కేసు నమోదు చేశారు పోలీసులు.... కోర్టులో ఉన్న ఆ కేసును వాపస్ తీసుకోవాలంటూ... నిత్యం పెద్ద కొడుకు, కోడలు బెదిరింపులకు పాల్పడుతున్నారని... ఈ విషయం పై సమీప పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవాల్సిన ఎస్సై.. తమను నానా బూతులు తిడుతున్నారని ఆర్డీఓ వద్ద కన్నీటి పర్యంతమయ్యారు వృద్ధులు.... తమకు న్యాయం అయినా చేయండి... లేదా కారుణ్య మరణానికి అనుమతి అన్నా ఇవ్వండి అంటూ.. దీనంగా వేడుకుంటున్న హృదయ విదారక ఘటన సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో కనిపించింది. వివరాల్లోకి వెలితే నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగ్గనపల్లి బుచ్చిరెడ్డి, అనసూయ దంపతులు తమ ఆస్తిని ఇద్దరు కొడుకులకు సమానంగా పంచారు. అయితే తమ వృద్ధాప్య వైద్య ఖర్చుల కోసం ఉంచుకున్న మూడు ఎకరాల 11 గుంటల భూమిని తమబాగోగులు చూస్తూ,పోషిస్తున్న మనవడికి రిజిస్ట్రేషన్ చేయగా,ఆ భూమిలోనూ వాటా కావాలని పెద్ద కొడుకు శ్రీనివాస్ రెడ్డి, కుటుంబం వేధింపులకు దిగుతోందన్నారు.గతం లో వీల్ చైర్‌లో ఉన్న మామపై పెద్ద కోడలు చెప్పుతో దాడి చేసింది ఈ దృశ్యాలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఘటనపై గతంలో వేములపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనప్పటికీ వారి తీరు మారలేదు.కేసు ఉపసంహ రించుకోవాలని,లేకపోతే ట్రాక్టర్ తో తొక్కిస్తాం అంటూ బెదిరిస్తుండటంతో బాధితులు తిరిగి వేములపల్లి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు పై స్పందించాల్సిన వేములపల్లి ఎస్ఐ చర్యలుతీసుకోకపోగా, తిరిగి తమనే బూతులు తిడుతున్నారని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో పోలీసుల నిర్లక్ష్యం కొడుకు,కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక వృద్ధ దంపతులు సోమవారం మిర్యాలగూడ ఆర్డీవోను ఆశ్రయించారు. తమకు ప్రాణ రక్షణ కల్పించాలని, తగు న్యాయం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఒకవేళ తమకు న్యాయం చేయని పక్షంలో 'కారుణ్య మరణానికి' అనుమతి అయినా ఇవ్వాలంటూ రోదిస్తూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, తగున్యాయం చేస్తామంటూ వృద్ధులను ఓదార్చాడు ఆర్డీవో ఎస్.రమణారెడ్డి.

# నా నియోజకవర్గంలో నీకేం పని" అనడం అహంకారానికి ప్రతీక

**ఓడ మల్లయ్య బోడ మల్లయ్య గా వ్యవహరించడం సరికాదు**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నవీన్ కుమార్**

**రామన్నపేట, జులై 27 (ప్రజా జ్యోతి):** నా నియోజకవర్గంలో నీకేం పని అని కోమటిరెడ్డి బ్రదర్స్ ను తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ అనడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నవీన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతోమాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి, గెలిపించిన రాజగోపాల్ రెడ్డిను విమర్శించడం సరికాదని అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరినిఆదుకోవడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుంటారని తెలిపారు. వారు చేసే సహాయానికి, ఆదుకోవడానికి హద్దులు సరిహద్దులు ఉంటాయా అని ప్రశ్నించారు.ఎంతోమందికి రాజకీయంగా ప్రోత్సహించి నాయకులను చేసిన, రాజకీయ జీవితాన్ని, రాజకీయ మనుగడను అందించిన మహా నాయకులు వారని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వచ్చే వారికి మార్గాలు చూపించారని అన్నారు.వారి సహాయాన్ని అందుకొని ఉన్నత స్థానంలో ఉండి వారిని తూలనాడడం, అవమానించినట్లు మాట్లాడడం ఏ రకమైన నీతి అని ఘాటుగా ప్రశ్నించారు.గతంలో మనమేంటో ఇప్పుడు మనమేంటో తెలుసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును ఉద్దేశించి విమర్శించారు. "ఓడ మల్లయ్య బోడ మల్లయ్య" లాగా వ్యవహరించడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ వారు చేసిన కృషి ఉమ్మడి నల్గొండ జిల్లాకు తలమానికమని తెలిపారు.



# డిఎస్ బాయ్స్ హాస్టల్ సేవలు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి

**విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**


**విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం అందించాలి**

**కట్టెల శివ ఆధ్వర్యంలో డి ఎస్ బాయ్స్ హాస్టల్ చైర్మన్ చిత్రం శ్రీనివాస్‌కు ఘన సన్మానం**




**నల్లగొండ, జులై 27, (ప్రజా జ్యోతి ):** నల్లగొండ పట్టణంలోని డి ఎస్ బాయ్స్ హాస్టల్ నూతనంగా ప్రారంభమైన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ ఆధ్వర్యంలో హాస్టల్ చైర్మన్ చిత్రం ధనలక్ష్మి,శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కట్టెల శివ మాట్లాడుతూ...డి ఎస్ బాయ్స్ హాస్టల్ మరింత అభివృద్ధి చెందుతూ విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీ జానిమియా రిటైర్డ్ వార్డెన్, బొర్ర యుగేందర్ , ఈగల సూర్య, సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు బైరు సైదులు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బొగరి రామకృష్ణ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కరివిరాల సర్పంచ్. మారోజు పార్వతమ్మ




**నడిగూడెం, జులై 27, ప్రజా జ్యోతి:** ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలను ఆదిలోనే అంతం చేస్తూ సమాజంలో శ్రీ పురుష తారతమ్యాల వ్యత్యాసం అధికంగా ఉన్న సందర్భంగా ఆడపిల్ల పుడితే ఏకంగా 5000 రూపాయలు ఇస్తున్న గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ ఆదర్శంగా నిలుస్తున్నారు. మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే 5000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు సోమవారం గ్రామంలో జన్మించిన కైకూరి లక్ష్మయ్య వరమ్మ మనవరాలైన క్రైరోగి మానసకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలంలో ఆడపిల్లలను భ్రూణ హత్యలు చేస్తూ, సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్ష చూపించడం దేశానికే ప్రమాదకరమని గ్రామ సర్పంచ్ అన్నారు. గ్రామంలో గ్రామ సర్పంచ్ తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ ప్రజలు వర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, జానీ పాషా, రవి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు..



## ప్రతిభకు పేదరికం ఆటంకం కాకూడదు

**- మెడిసిన్ విద్యార్థినికి బుసిరెడ్డి ఫౌండేషన్ రూ.25 వేలు ఆర్థిక సాయం**



**హాలియా,జూలై27(ప్రజా జ్యోతి):**
సుశిక్షితులై ఉన్నత చదువులు చదివే విద్యార్థులే రేపటి సమాజ పురోగతికి మూలస్తంభాలు.వారే సమాజానికి సరైన దిశానిర్దేశం చేస్తారు అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ నాయకులు బుసిరెడ్డి పాండన్న స్పష్టం చేశారు.నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో నిరుపేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆయన బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఐఐటీ,నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన మెరిట్ విద్యార్థులకు ఫౌండేషన్ తరపున వన్ టైమ్ స్కాలర్షిప్ అందజేస్తూ వారి ఉన్నత విద్యకు ఆసరాగా నిలుస్తున్నారు.ఈ క్రమంలోనే, ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన కొత్తపల్లి కనకరాజు కుమార్తె పవిత్రను సోమవారం బుసిరెడ్డి పాండన్న ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని పవిత్ర పట్టుదలను, కృషిని ప్రశంసిస్తూ,ఆమె హాస్టల్ వసతి ఇతర చదువుల ఖర్చుల నిమిత్తం బుసిరెడ్డి ఫౌండేషన్ తరపున రూ.25,000 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పాండన్న మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో చదివి మెడికల్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత కోర్సుల్లో సీట్లు సాధించే విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతోనే తమ ఫౌండేషన్ ఈ సాయం అందిస్తోందని తెలిపారు.భావి భారత వైద్యురాలిగా పవిత్ర సమాజానికి,గ్రామీణ పేదలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చూపుతున్న ఈ ఉదారత పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు, నియోజకవర్గ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## జైల్ బరో జయప్రదం చేయండి..

**కురవి,జూలై 27 (ప్రజాజ్యోతి),**
క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు10 కురవి లో జరుగు జైల్ బరో జయప్రదం చేయండి అన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సనహిక సమావేశంలో మాట్లాడుతూ...కేంద్రం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం స్వతంత్ర రాకముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి దేశంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలంగా వారికి లాభాలు చేకూర్చడం కోసమే లేబర్ కోడ్స్ లను బిజెపి తెచ్చిందన్నారు.కార్మికులకు కనీస వేతనం నిర్ణయం చేయలేదు పని భద్రతను పని గంటలను పెంచి ఈపీఎఫ్,ఈఎస్ఐ ను ప్రవేట్ ఇన్సూరెన్స్ వాళ్లకు అప్పచెప్పుతుంది కార్మికుల మెడలకు లేబర్ కోడ్స్ ఉరితాలుగా మారుస్తుంది పేర్కొన్నారు.కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేకూర్చుకుంది భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహించడంతో జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తులు ధరలు తగ్గిపోయాయి రైతులు దివాలా తీస్తున్నారు.డిసెంబర్లో పత్తిపై ఉన్న 11 శాంతం సుఖం తగ్గించి 40 లక్షల వేల పత్తిని ఆధారంగా దిగుమతి చేసుకోవడంతో దేశంలో పత్తి ధరలు పడిపోయాయి అన్ని మండిపడ్డారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2005లో రూపొందిని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో వందరోజుల పని కల్పించాలి ప్రస్తుతం రోజుకు 38 రూపాయలు చెల్లిస్తున్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్ నాయకత్వంలోనే తుంగతుర్తి అభివృద్ధి

**-తిరుమలగిరిలో జరిగిన దాడికి ఎమ్మెల్యేకు సంబంధం లేదు**

**-గ్రూపు రాజకీయాలకు తావులేదు: రేగటి రవి గౌడ్**



**తుంగతుర్తి, జులై 27,(ప్రజా జ్యోతి):**
ఎమ్మెల్యే మందుల సామేల్ నాయకత్వంలోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ పేర్కొన్నారు.నియోజకవ ర్గ కేంద్రం లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు తదితర రంగాల్లో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఎమ్మెల్యే మందుల సామేల్‌కే దక్కుతుందని కొనియాడారు.తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం గ్రూపు రాజకీయాలను సృష్టించి కార్యకర్తలను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం తిరుమలగిరి లో జరిగిన వారి కుటుంబ సమస్యను ఎమ్మెల్యే పై రుద్దడం సబబు కాదని అన్నారు.పార్టీ శ్రేణులు అలాంటి పుకార్లను నమ్మకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మందుల సామేల్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.నాయకుల మధ్య సమన్వయంతో పార్టీని మరింత పటిష్ఠం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రేగటి రవి గౌడ్ పిలుపునిచ్చారు. తుంగతుర్తి మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, వ్యక్తిగత విభేదాలకు తావు ఇవ్వకుండా ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే మందుల సామేల్ పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే అందరి లక్ష్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షు బికోజీ, పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు, చింతకుంట్ల రేగటి వెంకటేష్,దాసరి శ్రీను, కొండ రాజు,అనూక్, గుండగాని మహేందర్, దీప్లా నాయక్, మాచర్ల అనిల్, రామ్ కోటి, నాగరాజు, బత్తుల జలంధర్, అబ్దుల్, బొంకురి నాగయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**- విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, ఆర్ ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి**

**- ప్రభుత్వ నాయకులు కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు**

**- పల్ల గోర్ల మోదీ రాందేవ్ వెల్లడి**



**నార్కట్ పల్లి, జులై 27 ( ప్రజా జ్యోతి):**
విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ తొమ్మిది ఆర్ఆర్ రియాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. విద్యార్థి నాయకులకు, పోలీసులకు తోపులాట ఏకధాటిగా సాగింది. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులు పైకెక్కి నిదానాలు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పర్ల గొర్ల మోదీ రాందేవ్ ఆధ్వర్యంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. మోడీ రాందేవ్ మాట్లాడుతూ... విద్యార్థులకు రావలసిన పదివేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని, ఈ ప్రభుత్వం విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9 ఆర్ఆర్ ఈ యాప్ ను రద్దు చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానిక, మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి కానీ, విద్యార్థులకు డబ్బులు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారన్నారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చలమంతనం లేదు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోది రాందేవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, పాలకూరి రమేష్, డెక్కంటి గణేష్, చిలువేరు నాగరాజు, పి సర్వయ్య గౌడ్, కారంపూడి సాయి, తేజ, మహేష్, ఎడ్ల మహాలింగం, జి నూకల కృష్ణ, బి ఆర్ ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ పాల్గొన్నారు.